# నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతా




వీరన్నగుట్టలో తనకు ఓటువేయాలని అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కాలేరు వెంకటేశ్

**• ఎమ్మెల్యే అభ్యర్థి కాలేరు వెంకటేశ్**

అంబర్‌పేట/ గోల్నాక, నవంబర్ 4: ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదిస్తే ప్రజలకు అండగా ఉంటానని బీఆర్ఎస్ అంబర్‌పేట నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కాలేరు వెంకటేశ్ అన్నారు. బాగ్‌అంబర్‌పేట డివిజన్‌లోని మల్లికార్జుననగర్, ఎరుకలబస్తీలలో డివిజన్ కార్పొరేటర్ బి.పద్మావెంకటరెడ్డి, నియోజకవర్గం ఎన్నికల ఇన్‌చార్జి గంగ్ర మోహన్‌రావులతో కలిసి కాలేరు తన ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజల మద్ద తు కోరారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. తనను గెలిపిస్తే నియోజకవర్గాన్ని మరింత ఆదర్శంగా తీర్చిదిద్దుతానని చెప్పారు. బస్తీల ప్రజలు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలుకుతూ కాలేరు కే ఓటు వేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు సీహెచ్ చంద్రమోహన్, సీనియర్ నాయకులు అఫ్రోజ్‌పటేల్, శ్రీరాములుముదిరాజ్,ఎర్రబోలు నర్సింహారెడ్డి, పి.గెల్వయ్య, కనివేట నర్సింగ్‌రావు, కిశోర్, దిలీప్, మిర్యాల రవీందర్, టి.రమేష్, పద్మజ ముదిరాజ్, స్వరూప, మిర్యాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

**సీఈ కాలనీలో ఎమ్మెల్యే సతీమణి ప్రచారం...**

బాగ్‌అంబర్‌పేట డివిజన్‌లోని సీఈ కాలనీలో ఇంటింటికి వెళ్లి ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ సతీమణి కాలేరు పద్మ బొట్టు పెట్టి ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్‌ను గెలిపించాలని అభ్యర్థించారు. డివిజన్ కార్పొరేటర్ బి.పద్మావెంకటరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు టి. రమేశ్, పద్మజముదిరాజ్, మహేశ్వరి తదితరులతో కలిసి ఇంటింటికీ వెళ్లి కరపత్రాలను అందజేసి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు.

**గోల్నాకలో ఇంటింటి ప్రచారం..**

అంబర్‌పేట నియోజకవర్గంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కాలేరు వెంకటేశ్ ఎన్నికల ప్రచారం జోరందుకుంది. గడపగడపకూ తిరుగుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో పాటు నియోజవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని ఓటర్లుకు వివరిస్తూ మళ్లీ తననుగెలిపించాలని ముమ్మర ప్రచారం నిర్వహిస్తూ ప్రతిపక్షాల అభ్యర్థులకు చుక్కలు చూపిస్తున్నారు. శనివారం బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ గోల్నాక డివిజన్ వీరన్నగుట్ట శివాలయంలో ప్రత్యేక పూజలుయ నిర్వహించి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వందలాది మంది బీఆర్ఎస్ పార్టీ శ్రేణులుతో కలసి వీరన్నగుట్ట, గోవింద్ నగర్ తదితర ప్రాంతాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అంబర్‌పేట నియోజకవర్గంలో గత నాలుగున్నరేండ్లలో జరిగిన అభివృద్ధి, బీఆర్ఎస్ ప్రభు త్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలకు జైకొడు తూ స్థానిక మహిళలు మంగళహారతులు ఇచ్చి ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్‌కు అడుగడుగునా ఘన స్వాగతం పలికారు. సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో పాటు నియోజకవర్గ అభివృద్ధితో పాటు బీఆర్ఎస్ మేనిఫెస్టోని వివరిస్తూ ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ మరో సారి తనను ఆశీర్వదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో డివిజన్ పెద్ద ఎత్తున బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



కారు గుర్తును మరువ వద్దని ప్రచారం నిర్వహిస్తున్న కాలేరు వెంకటేశ్



వీరన్నగుట్టలో..తనకు ఓటువేయాలని అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి కాలేరు వెంకటేశ్



మంగళ హారతితో స్వాగతం పలుకుతున్న మహిళ

## రెండోరోజు ఒక్క నామినేషన్..



నామినేషన్ల రెండో రోజు అంబర్‌పేటలో ఒక్క నామినేషన్ దాఖలైంది. బాగ్ అంబర్‌పేటకు చెందిన దేవరుప్పల శ్రీకాంత్ స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. తన నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి అపర్ణకు అందజేశారు. రెండు రోజుల్లో రెండు నామినేషన్లు పడ్డాయి.

– అంబర్‌పేట, నవంబర్ 4

## ఆరెకటికలు కలిసికట్టుగా ఉన్నప్పుడే రాణింపు




దసరా,దీపావళి సమ్మేళనంలో పాల్గొన్న గోపాల్‌రావు ప్రతినిధులు

కాచిగూడ, నవంబర్ 4: ఆరెకటికలు కలిసికట్టుగా ఉన్నప్పుడే ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా రాణిస్తారని తెలంగాణ ఆరెకటిక( సూర్యవంశీ)అధ్యక్షుడు ఎస్. గోపాల్‌రావు అన్నారు. కాచిగూడ నింబోలిఆడ్డాలోని ఏకే భవన్‌లో దసరా, దీపావళి సమ్మేళనాన్ని గోపాల్‌రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఆరెకటికలు అన్నిరంగాల్లో రాణించేందుకు ప్రత్యేక ఫెడరేషన్‌ను ఏర్పాటు చేసి వారి కుటుంబాలను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఆరెకటికల బతుకులను గ్రహించి ఎస్సీ జాబితాలో చేర్చాలని, పేద ఆరెకటికలకు డబుల్‌బెడ్ రూమ్ ఇండ్లను కేటాయించాలని కోరారు. మాజీ డిప్యూటీ మేయర్ సుభాష్‌చందర్‌జీ, మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్‌రావు, సూర్యప్రకాశ్‌సింగ్, హెచ్.రమేశ్‌కుమార్, నర్సింగ్‌రావు, విఠల్‌కుమార్, రామ్మోహన్, అశోక్‌తో పాటు తెలంగాణ వ్యాప్తంగా అరెకటిక కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## గృహిణి అదృశ్యం

కాచిగూడ, నవంబర్ 4: గృహిణి అదృశ్యమైన ఘటన కాచిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై హెచ్.నరేశ్ తెలిపిన వివరాల ప్రకారం.. నల్లకుంట డివిజన్‌లోని గోల్నాక ప్రాంతానికి చెందిన రాజు భార్య రేఖ(26)ఆర్థిక ఇబ్బందులతో ఈ నెల 1వ తేదీన ఇంట్లోంచి వెళ్లి తిరిగి రాకపోవడంతో కలత చెందిన కుటుంబ సభ్యులు.. బంధువులు, స్నేహితుల ఇళ్లలో వెతికినా ఆచూకీ లభించకపోవడంతో కాచిగూడ పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం రాత్రి ఫిర్యాదు చేశారు. మిస్సింగ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు కాచిగూడ పోలీసులు తెలిపారు.

# అద్దంలా మెరిసేలా రోడ్లు అభివృద్ధి

- రూ.130 కోట్లు వెచ్చించి ప్రతి కాలనీ, బస్తీలను అభివృద్ధి చేశాం
- ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్



తిలక్‌నగర్ ఎంజాయ్ కేఫ్ గల్లీలో రూ.60 లక్షలతో కొత్తగా నిర్మించిన సీసీ రోడ్డు

అంబర్‌పేట, నవంబర్ 4: అంబర్‌పేట నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కాలేరు వెంకటేశ్ హయాంలో రూ.130 కోట్లతో రోడ్ల అభివృద్ధి జరిగింది. నియోజకవర్గంలోని అన్ని డివిజన్లు, బస్తీలు, కాలనీల్లో కొన్నేళ్ల క్రితం నిర్మించిన రోడ్లు అధ్వానంగా మారడంతో వాటి స్థానంలో కొత్త రోడ్లను నిర్మించారు. ఎక్కడ చూసినా కొత్త సిమెంటు రోడ్లు క నిపిస్తున్నా యి. కొన్నిచోట్ల వీడీసీసీ రోడ్లను నిర్మించారు. ఎక్కడైతే ఎక్కువగా వరద నిలిచి రాకపోకలకు ఇబ్బందిగా మారిం దో అక్కడ ఈ వీడీసీసీ రోడ్లను నిర్మించా రు. వీటితో పాటు బీటీ రోడ్లను కూడా ఏర్పాటు చేశారు.

తిలక్‌నగర్ ఎంజాయ్ కేఫ్ గల్లీలో రూ.60 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం చేశారు. నర్సింహ బస్తీ రాఘవేంద్ర టిఫిన్ సెంటర్ పక్క గల్లీలో రూ.12 లక్షలు, నల్లకుంట స్ట్రీట్ నంబర్ 6 లో రూ.10లక్షలతో సీసీ రోడ్లును ఏర్పాటు చేశారు. అలాగే తిలక్‌నగర్ డాక్టర్స్ గల్లీలో రూ.30 లక్షలతో వీడీసీసీ రోడ్డును వేశారు. ఇక్కడ నిత్యం వరద నిలుస్తుండేది. ఆ సమస్య పరిష్కారమైంది. బాగ్‌అంబర్‌పేట డివిజన్‌కు సంబంధించి రెడ్‌బిల్డింగ్ నుంచి వీహెచ్ ఇంటి వరకు రూ.60లక్షలతో సీసీ రోడ్డు, రెడ్‌బిల్డింగ్ నుంచి గాంధీ బొమ్మ వరకు రూ.60 లక్షలు, గజానంద్‌గడ్డ నుంచి పాములబస్తీ వరకు రూ.30 లక్షలు, వైభవ్‌నగర్‌లో రూ.60 లక్షలు, చెంచుబస్తీలో రూ.50 లక్షలు, బుర్జుగల్లీలో రూ.30 లక్షలు, తురాబ్‌నగర్‌లో రూ.70 లక్షలు, రహత్‌నగర్‌లో రూ.30 లక్షలు, మల్లిఖార్జుననగర్‌లో రూ.10 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణం జరిగింది. రామకృష్ణనగర్‌లో రూ.30 లక్షలతో వీడీసీసీ రోడ్లు, డీడీ కాలనీలో రూ.55 లక్షలతో బీటీ రోడ్లను వేశారు.

**సీఎం కేసీఆర్ సహకారంతో పనులు పూర్తి**

అంబర్‌పేట నియోజకవర్గంలోని రోడ్లను సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌ల సహకారంతో పూర్తి చేశాం. సీసీ, బీటీ, వీడీసీసీ రోడ్ల నిర్మాణం ప్రతి బస్తీ, కాలనీలో చేశాం. మొత్తం రూ.130 కోట్లతో కొత్త రోడ్లను అభివృద్ధి చేశాను. ఇంకా కొన్ని పనులు మంజూరై ఎన్నికల కోడ్ రావడంతో ఆగిపోయాయి. – ఎమ్మెల్యే అభ్యర్థి కాలేరు వెంకటేశ్

## ఉచితంగా కుట్టు మిషన్లు పంపిణీ



నోబుల్ ఎడ్యుకేషన్ ఎంపవర్‌మెంట్ సొసైటీ, పవర్‌మెక్ ఫౌండేషన్ సౌజన్యంతో ప్రతిభావంతులైన 35 మంది మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ చేశారు.

నగరంలోని మలక్‌పేట్, అంబర్‌పేట్‌లోని నైపుణ్యాభివృద్ధి శిక్షణా కేంద్రంలో 45 రోజులపాటు వీరికి కుట్టు మిషన్ శిక్షణ ఇచ్చారు. శనివారం నగరంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పవర్‌మెక్ ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ సజ్జా లక్ష్మి, ప్రోగ్రామ్ డైరెక్టర్ తమ్మినేడి వెంకటరావు, నోబుల్ ఎడ్యుకేషన్ ఎంపవర్‌మెంట్ సొసైటీ అధినేత దంతురి సురేశ్ కుమార్ తదితరులు హాజరై మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ చేశారు.

– జూబ్లీహిల్స్, నవంబర్ 4